# కోవిడ్-19 సోకకుండా వ్యాక్సిన్‌వేయించుకోవడం

Vaccinate WA

CovidVaccineWA.org

ఈ మహమ్మారితో పోరాడటం చాలా కష్టం, కానీ కోవిడ్-19 నుండి మనల్ని రక్షించడానికి మన వద్ద ఇప్పుడు వ్యాక్సిన్‌లు ఉన్నాయి.

## ఈ వ్యాక్సిన్‌లను ఏ ఖర్చు లేకుండానే అందించడం జరగుతుంది.

మీ వ్యాక్సిన్‌కు అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. Pవ్యాక్సిన్‌ను అందించేవారు అందుకోసం మీ వద్ద ఫీజును వసూలు చేయవచ్చు, అయితే దానిని ఆరోగ్య బీమా భరించే అవకాశం ఉంది. ఒకవేళ ఆ ఫీజును భరించే స్తోమత మీకు లేకపోతే వ్యాక్సిన్‌ను అందించేవారు దానిని మాఫీ చేస్తారు.

## మీకు ఎన్ని మోతాదులు అవసరమో అడిగి తెలుసుకోండి.

మీరు తీసుకునే వ్యాక్సిన్ రకాన్ని బట్టి, మీకు 1 నుండి 3 డోసులు అవసరం కావచ్చు. మీకు లేదా మీ చిన్నారికి ఎన్ని డోసులు అవసరమో మీ వైద్య ప్రదాతను అడిగి తెలుసుకోండి. ప్రైమరీ సిరీస్ పూర్తి చేసుకున్న 2-6 నెలల తర్వాత, మీకు లేదా మీ చిన్నారికి బూస్టర్ డోసు కూడా అవసరం కావచ్చు.

## ఈ వ్యాక్సిన్‌లు సురక్షితమైనవి, సమర్థవంతమైనవి.

అన్ని వ్యాక్సిన్‌లు కూడా U.S. Food and Drug Administration (FDA, యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) ద్వారా పూర్తి ఆమోదాన్ని లేదా అత్యవసర ఉపయోగానికి అధికారాన్ని పొందాయి—అంటే FDA ఎలాంటి తీవ్రమైన భద్రతా ఆందోళనలు కనుగొనలేదని అర్థం.

## 6 నెలలు మరియు ఆపైబడిన ఎవరైనా వ్యాక్సిన్ వేయించుకోవచ్చు.

6 నెలలు మరియు ఆపైబడిన వాళ్లందరికీ COVID-19 వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. అపాయింట్‌మెంట్ షెడ్యూల్‌ను తెలుసుకోడానికి, షెడ్యూల్ చేసుకోడానికి VaccineLocator.doh.wa.gov ను సందర్శించండి. మీరు 1-800-525-0127కు కాల్ చేసి, #ను నొక్కవచ్చు కూడా. దుబాసీ సేవలు కావాలంటే, కాల్‌కు సమాధానం వచ్చినప్పుడు మీ భాషను తెలపండి.

## దీని వలన మీపై దుష్ప్రభావాలు కలుగవచ్చు.

ఇతర సాధారణ వ్యాక్సిన్‌ల వలే, ఈ వ్యాక్సిన్‌ను వేయించుకున్న తరువాత మీకు చెయ్యి నొప్పి, జ్వరం, తలనొప్పి లేదా అలసట కలుగవచ్చు. ఇవి వ్యాక్సిన్ పనిచేస్తున్నదని తెలిపే సూచనలు.

## సురక్షితంగా ఉండండి.

వ్యాక్సిన్‌ను వేయించుకున్న తరువాత, మీరు మీ మాస్క్ ధరించి, ఇతరుల నుంచి ఆరు అడుగులు (రెండు మీటర్లు) దూరంగా ఉండండి, సమావేశాలను చిన్నవిగానే ఉంచండి.

ప్రశ్నలు? Visit: www.CovidVaccineWA.org

# కోవిడ్-19 సోకకుండా వ్యాక్సిన్‌వేయించుకోవడం

## అందుబాటులో ఉన్న వ్యాక్సిన్‌లు ఏవి?

4 వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. అవి - Pfizer, Moderna, Novavax మరియు Johnson & Johnson.

అన్ని వ్యాక్సిన్‌లు కూడా U.S. Food and Drug Administration (FDA, యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) ద్వారా పూర్తి ఆమోదాన్ని లేదా అత్యవసర ఉపయోగానికి అధికారాన్ని పొందాయి—అంటే FDA ఎలాంటి తీవ్రమైన భద్రతా ఆందోళనలను కనుగొనలేదని అర్థం.

## కోవిడ్-19వ్యాక్సిన్‌ను ఎవరు వేయించుకోవాలి?

వ్యాక్సిన్‌ను వేయించుకోవడం అనేది మీ ఇష్టానుసారం జరిగే ఎంపిక. మీరు వ్యాక్సిన్‌ను వేయించుకోవాలని నిర్ణయించుకున్నట్లయితే, మీకు వ్యాక్సిన్‌ను అందించే వారికి ఈ విషయాలను చెప్పండి:

- అలెర్జీలపరమైన తీవ్ర ప్రతిచర్యల చరిత్ర ఉంది
- జ్వరం ఉంది
- రక్తస్రావపరమైన రుగ్మత ఉంది లేదా రక్తాన్ని పలుచబరచే మందులను తీసుకున్నారు
- రోగనిరోధక శక్తి లోపభూయిష్టమైనదిగా ఉన్నది లేదా మీరు మీ రోగనిరోధక వ్యవస్థను ప్రభావితం చేసే ఔషధాలను తీసుకుంటున్నారు
- గర్భవతిగా ఉన్నారు, గర్భవతి కావాలనే ఆలోచనలో ఉన్నారు, లేదా పాలిస్తున్నారు
- మరో కోవిడ్-19వ్యాక్సిన్‌ని వేయించుకున్నారు

ముందు వేయించుకున్న కోవిడ్-19వ్యాక్సిన్ మోతాదు వలన లేదా అందులోని ఏదైనా అంతర్గత పదార్థం వలన మీలో ఏదైనా తీవ్ర అలర్జిక్ ప్రతిచర్య కలిగితే మీరు వ్యాక్సిన్‌ను వేయించుకోకూడదు.

ఈ వ్యాక్సిన్లలో క్రియాశీల పదార్థం ఉంటుంది, దానితో పాటు వ్యాక్సిన్‌ను పాడవకుండా కాపాడి శరీరంలో మెరుగ్గా పనిచేసేలా సహాయం చేయడానికి వాటిలో కొవ్వు, లవణాలు చక్కెరలు కూడా ఉంటాయి.

Pfizer-BioNTech లేదా Moderna వ్యాక్సిన్లు వేయించుకోవడానికి మీకు కనీసం 6 నెలల వయసు ఉండాలి, Novavax వ్యాక్సిన్ వేయించుకోవడానికి మీరు 12 ఏళ్లు ఆపైబడినవాళ్లుగా ఉండాలి, Johnson & Johnson వ్యాక్సిన్ వేయించుకోవడానికి 18 ఏళ్లు ఆపైబడినవాళ్లుగా ఉండాలి.

## కలిగే దుష్ప్రభావాలు ఏవి?

వ్యాక్సిన్‌ను వేయించుకున్న తరువాత ఒకటి లేదా మూడు రోజులు దాని దుష్ప్రభావాలు ఉండటం సాధారణం. సాధారణ దుష్ప్రభావాలు: అలసట, కండరాల నొప్పి, మీ చేతికి వ్యాక్సిన్ వేసిన చోట నొప్పి, జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పి, చలి, వికారం లేదా వాంతులు. ఒకవేళ మీ లక్షణాలు పోనట్లయితే, మీ వైద్యుడిని లేదా ఆసుపత్రిని సంప్రదించండి.

మీరు వ్యాక్సిన్ ఇచ్చే స్థలాన్ని విడిచి వెళ్లడానికి ముందు 15 నుంచి 30 నిమిషాల వరకు అక్కడే వేచి ఉండాలి. అలా చేయడం వలన మీకు ఏదైనా అలర్జిక్ ప్రతిచర్య లేదా ఇతర దుష్ప్రభావాలు కలిగినట్లయితే మీకు వ్యాక్సిన్ అందించినవారు మీకు సహాయపడవచ్చు. మీరు వేచి ఉన్నప్పుడు, ఏదైనా దుష్ప్రభావాలు కలిగితే నివేదించడానికి v-safe కోసం సైన్ అప్ చేయవచ్చు: vsafe.cdc.gov.

మీరు లేదా మీకు వ్యాక్సిన్‌ను అందించేవారు వ్యాక్సిన్ అడ్వర్స్ ఈవెంట్ రిపోర్టింగ్ సిస్టమ్ (వ్యాక్సిన్ వలన కలిగే ప్రతికూల ప్రభావాలను నివేదించే వ్యవస్థ - VAERS)కు ఆ దుష్ప్రభావాలను నివేదించవచ్చు: vaers.hhs.gov/reportevent.html.

**క్లినిక్‌ను వదిలి వెళ్లిన తరువాత మీరు అలర్జిక్ ప్రతిచర్యకు గురైతే 911కు కాల్ చేయండి.** అలర్జిక్ ప్రతిచర్యకు సంకేతాలలో ఇవి ఉంటాయి: శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మీ ముఖం, గొంతు వాయడం, గుండె వేగంగా కొట్టుకోవడం, మీ శరీరం అంతటా బాగా దద్దుర్లు రావడం, మగతగా అనిపించడం, బలహీనత.

## నేను వ్యాక్సిన్‌వేయించుకున్న తరువాత ఏమి జరుగుతుంది?

**మీరు లేదా మీ చిన్నారి 2 లేదా 3 డోసుల వ్యాక్సిన్ వేయించుకొని వుంటే, మీ తర్వాతి డోసు(ల) కోసం అపాయింట్‌మెంట్ తీసుకోండి.** మీ తర్వాతి డోసు(లు) వేయించుకోవడానికి మీరు 3-8 వారాల్లో మళ్లీ రావాలి. వ్యాక్సిన్ షెడ్యూల్ గురించిన మరింత సమాచారం కోసం దయచేసి doh.wa.gov/covidbooster ను సందర్శించండి.

మీకు గరిష్ట రక్షణ కలగడానికి మీరు వ్యాక్సిన్‌వేయించుకోవడం పూర్తి అయిన తరువాత నుంచి రెండు వారాల వరకు పడుతుంది. మీ సంరక్షణ కొనసాగించడానికి రెండు నుంచి ఆరు నెలల్లో బూస్టర్ మోతాదు పొందాలని కూడా సిఫారసు చేయబడుతోంది.

Washington State Department of Health

**DOH 348-782 December 2022 Telugu**

ఈ డాక్యుమెంట్‌ను మరో ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127కు కాల్ చేయండి. బధిరులు లేదా వినటం కష్టం అయ్యే వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay)కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ చేయండి.